ఆంధ్రజ్యోతి
TELUGU DAILY

**Andhra Jyothi**

[www.website.com] | **P.N. 10** | **Hyderabad** | **21-Nov-18**

ాద్ ● బుధవారం 21 నవంబర్ 2018 ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

# 15, 16 తేదీల్లో 'ఉన్ముక్త్ ఫెస్టివల్'

- హైటెక్స్‌లో వయోజనులకోసం ప్రత్యేకం
- ఉన్ముక్త్ ఫౌండర్ మోనిమితా సర్కార్

హైదరాబాద్ సిటీ, నవంబర్ 20 (**ఆంధ్రజ్యోతి**): కేవలం వయోజనుల కోసమే డిసెంబర్ 15, 16 తేదీల్లో 'ఉన్ముక్త్ ఫెస్టివల్'ను నిర్వహిస్తున్నామని ఉన్ముక్త్ ఫౌండర్ మోనిమితా సర్కార్ అన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం మనదేశ జనాభాలో 13.5 కోట్ల మంది సీనియర్ సిటిజన్లు ఉన్నారని, 2050 కల్లా ఈ సంఖ్య సుమారు 30 కోట్లకు చేరుకుంటుందన్నారు.

సోమాజిగూడలోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోనిమితా సర్కార్ మాట్లాడారు. పిల్లల కోసం, మహిళల కోసం.. ఇలా ప్రతి ఒక్కరి కోసం ప్రత్యేక స్టోర్‌లు ఉన్నప్పుడు జనాభాలో సుమారు 20 శాతం ఉన్న వయోజనుల కోసం ఎలాంటి ప్రత్యేక స్టోర్‌లు లేవన్నారు. ఈ లోటును పూర్తి చేయడానికే తాము ఉన్ముక్త్‌ను నెలకొల్పామన్నారు.ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సామాగ్రిని సమకూర్చడం, వ్యాపకం కల్పించడం, టెక్నాలజీని అందించడం, ఇన్సూరెన్స్, యత్రాలు. ఇలా ప్రతీ పనిలో వారికి సహకరించేందుకు ఉన్ముక్త్‌ను నెలకొల్పామన్నారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో హైటెక్స్‌లో నిర్వహించే 'ఉన్ముక్త్ ఫెస్టివల్‌లో 35 వర్క్‌షాప్‌లు, 15 లైవ్‌డెమోస్ ఉంటాయని, ఈ అవకాశాన్ని వయోజనులందరూ వినియోగించుకోవాలని ఆమె సూచించారు. కోషైకేర్ సీఈవో పీఎస్ శివకుమార్ మాట్లాడుతూ తాము నిర్మించే ఇళ్లు వయోజనుల అవసరాలకు అనుగుణంగా ఉంటాయనీ, అన్నిరకాల వైద్యసేవలు, ఫిజియోథెరపీ, హెల్త్ చెకప్‌ల వంటివి ఇంటికే వచ్చి చేస్తారన్నారు. అపోలో ఆస్పత్రులకు చెందిన డాక్టర్ రత్నారావ్ మాట్లాడుతూ వయోజనులకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని, కీళ్ల నొప్పులు, మధుమేహం.. ఇలా అన్నింటికీ ఒకే చోట వైద్యం అందించడమే లక్ష్యంగా గేరియాట్రిక్ సెంటర్లు ప్రారంభించామన్నారు. ఇప్పటికే ఆరు ప్రధాన నగరాలలో గేరియాట్రిక్ ఆసుపత్రులను ఏర్పాటు చేశామని, రానున్న రెండేళ్లలో మరో 10 కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో గార్డియన్ క్యాపిటల్ సీఈవో అసీమ్‌సేన్ గుప్తా, సంస్థ మేనేజర్ అమేయా ఖుల్లర్, అసిస్టెంట్ బ్రాండ్ మేనేజర్ భవ్యారాయ్, క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఉన్ముక్త్ అడ్వైజరీ బోర్డ్ సభ్యురాలు విజయలక్ష్మి ప్రభాకర్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మోనిమితా సర్కార్, భవ్యారాయ్, అసీన్‌సేన్‌గుప్తా, రత్నారావ్ , అమేయా ఖుల్లర్

## సీనియర్ సిటిజన్స్ కోసమే ప్రత్యేకంగా

వయోజనులకు ప్రత్యేక అవసరాలుంటాయి, వాటికోసం ప్రత్యేకంగా సీనియారిటీ సంస్థ వారికి కావలసిన అన్ని ఉత్పత్తులను అందిస్తోంది. ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న ఈ సంస్థలో సుమారు 5వేల ఉత్పత్తులున్నాయి. వాకర్, చేతికర్ర మొదలుకొని, ఎలక్ట్రికల్ వీల్‌చైర్ వంటివి ఈ స్టోర్‌లో లభిస్తాయి. ఇప్పటికే రెండు స్టోర్‌ల ద్వారా సేవలందిస్తున్నాం. త్వరలో హైదరాబాద్‌లో కూడా స్టోర్‌ను ప్రారంభిస్తాం. వయోజనుల ప్రత్యేక అవసరానికి తగిన ఉత్పత్తులను ఇతర దేశాలనుంచి తెప్పించి ఇవ్వడంతో పాటు. ఇండియన్ స్కూల్ ఆఫ్ డిజైనింగ్ విద్యార్థులు తయారు చేసే నూతన ఆవిష్కరణలు కూడా త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం.

- సీనియారిటీ బ్రాండ్ అండ్ కమ్యూనికేషన్ మేనేజర్,
అమేయా ఖుల్లర్